క్లుప్తంగా

బీజేపీతోనే మహిళలకు భరోసా



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీదేవిరెడ్డి

నల్లగొండ రూరల్ : బీజేపీతోనే దేశ భద్రతతో పాటు మహిళలకు భరోసా ఉంటుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కన్మంతరెడ్డి శ్రీదేవిరెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నల్లగొండ మండల బూత్ అధ్యక్షులు, ముఖ్య నాయకుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రతి పోలింగ్ బూత్‌లో 370 ఓట్లు సాధించే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం కార్మిక శాఖ ద్వారా బీమా పథకాలను వెల్లడించాలన్నారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు బోగరి అనిల్‌కుమార్, కోఆర్డినేటర్ సాంబయ్య, లింగస్వామి, గోపాల్‌రెడ్డి, నర్సింహ, ప్రమోద్, మహేష్‌గౌడ్, మల్లేష్‌యాదవ్, వెంకట్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ



ప్రయాణికులకు మజ్జిగ అందజేస్తున్న శివలీల

కనగల్ : మండల కేంద్రంలోని బస్టాండ్‌లో న్యూ కంబాల శివలీల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రయాణికులకు శనివారం మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ మాట్లాడారు. వేసవి కాలంలో ప్రయాణించే వారు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సమాచార హక్కు సంరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు బండమీది అంజయ్య, దాసోజు కృష్ణమాచారి, భిక్షాల మహేష్, వెంకటేశ్వర్‌రెడ్డి, లలిత, రేణుక, సరిత, మణెమ్మ, వెంకన్న, ఉపేంద్ర, శ్రీధర్ పాల్గొన్నారు.

అతుల్ సేవలు మరువలేనివి

మునుగోడు : రైతు సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి, సీపీఐ జాతీయ కార్యదర్శివర్గ సభ్యుడు అతుల్ కుమార్ సేవలు మరువలేనివని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్జ రామచంద్రం అన్నారు. అతుల్ కుమార్ శనివారం అనారోగ్యంతో మృతి చెందడంతో మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సురిగి చలపతి, మండల కార్యదర్శి చాపల శ్రీను, బండమీది యాదయ్య, ఎం.పాండు, రమేష్, సతీష్, పాల్గొన్నారు.

చేతిరాతపై అవగాహన

చిట్యాల : మండలంలోని గుండ్రాంపల్లి గ్రంథాలయంలో గ్రామంలోని చిన్నారులకు వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా శనివారం చేతిరాత నిపుణుడు గూడురు మహేందర్‌రెడ్డి చిత్రాతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధ్యక్షుడు అనుముల శ్రీనువాస్, గ్రంథపాలకుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆస్పత్రిలో అన్నదానం

నకిరేకల్ : పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో శనివారం ఫ్రెస్క్లబ్ ఫౌండర్ రేపాల సతీష్ సహకారంతో స్థానిక లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 150మంది రోగులు, వైద్యకోసం వచ్చిన వారికి అన్నదానం చేశారు. సోమవారం నుంచి ప్రతి రోజు ఆసుపత్రిలోని రోగులకు అల్పాహారం అందించనున్నట్లు క్లబ్ అధ్యక్షుడు ఉప్పల వెంకటరమణ తెలిపారు. కార్యక్రమంలో ప్రతినిధులు వెంకటేశ్వర్లు, బొల్లం కృష్ణమూర్తి, ఎస్.రాంమోహన్‌రావు, కంపాటి శ్యాం , తదితరులు ఉన్నారు.

హోం ఓటింగ్ పరిశీలన

మునుగోడు : 65ఏళ్లు పైబడిన వృద్ధులకు ఎన్నికల సంఘం కల్పించిన హోం ఓటింగ్‌ను శనివారం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ ఓటింగ్‌ను చండూరు ఆర్డీఓ సుబ్రహ్మణ్యం పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లలేని వృద్ధులకు ద్వారా ఓటు వేసే అవకాశం కల్పించామన్నారు. ఆయన వెంట పోస్టల్ ఓటింగ్ అధికారులు, ఆర్ఐ నాగరాజు ఉన్నారు.

ఇంటి నుంచే వృద్ధుల ఓటు

కనగల్ : 65ఏళ్లు దాటిన వృద్ధులు, 40శాతం మేరకు వైకల్యం కలిగిన ఓటర్లు ఇంటి నుంచే తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఎన్నికల అధికారుల పర్యవేక్షణంలో శనివారం తమ ఇళ్ల వద్దే ఓటు వేశారు.

మర్రిగూడ : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో శనివారం మండల కేంద్రంలోని పలువురు వృద్ధులు, దివ్యాంగులు తమ ఓటును ఇంటి నుంచే నమోదు చేసుకున్నారు.

ముగిసిన సమ్మర్ బైబిల్ క్యాంపు



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

రామగిరి(నల్లగొండ) : నల్లగొండ పట్టణంలోని గెరిజిముకొండ ప్రార్థన మందిరంలో విరామ బైబిల్ పాఠశాల సమ్మర్ క్యాంపు శనివారం ముగిసింది. వారం రోజులుగా ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి వచ్చిన సుమారు 1500మంది చిన్నారులు ఆధ్యాత్మిక అంశాలు, పాటలు, కథలు నేర్చుకున్నారు. కార్యక్రమంలో హెబ్రోన్ సిస్టర్స్ శోభ డేవిడ్, హెప్సిభ, పాస్టర్ ఆరోగ్యం, పాల్, ప్రభుదాస్, తిమోతి, రవికుమార్, శామ్యూల్ పాల్గొన్నారు.

దర్జాగా ఇసుక దందా

- రాత్రివేళల్లో జేసీబీతో తవ్వకాలు
- అడ్డొచ్చిన రైతుపై ట్రాక్టర్లతో తొక్కిస్తామని అక్రమార్కుల బెదిరింపులు
- ఇప్పటికే ఎస్పీ, మైనింగ్, సీఐ, తహసీల్దార్, ఎస్‌ఐని సంప్రదించిన బాధితులు
- పట్టించుకోని సంబంధిత అధికారులు



సైదులు పొలంలో ఇసుక తవ్విన వ్యాపారులు



భూమి పట్టా పేపర్లను చూపుతున్న రైతు సైదులు, అతడి కూతురు శోభ

కనగల్ : కొందరు వ్యాపారులు జేసీబీల సాయంతో రాత్రి సమయాల్లో దర్జాగా ఇసుక దందా సాగిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఈ దందా మండల పరిధిలో మూడు పువ్వులు ఆరుకాయలుగా సాగుతుంది. మండలంలోని దోరెపల్లి వాగుశివారులో పర్వతగిరి గ్రామానికి చెందిన కొందరు దందా సాగిస్తున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. దోరెపల్లి గ్రామానికి చెందిన కొమ్మగోని సైదులకు వాగు శివారులో 3ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. తన భూమి పక్కన 30ఫీట్ల మేర పెద్దపెద్ద గుంతలు పెట్టి రాత్రి వేళ జేసీబీ సహాయంతో అక్రమంగా ఇసుకను ట్రాక్టర్లతో ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని బాధిత రైతు సైదులు వాపోయాడు. తన భూమి పక్కన నుంచి ఇసుకను తరలించొద్దని నా కూతుళ్లు, అల్లుళ్లు అడ్డుపడితే గుంతలోనే పూడ్చి, ట్రాక్టర్లతో తొక్కిస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారని రైతు సైదులు కన్నీటి పర్యంతం అయ్యాడు. ఈ అక్రమ ఇసుక దందాపై ఎస్పీ, జిల్లా మైనింగ్ కార్యాలయం, సీఐ, తహసీల్దార్, ఎస్‌ఐలకు వద్దకు వెళ్లి పలుమార్లు విన్నవించుకున్నా పట్టించుకున్న పాపాన పోవడం లేదని సైదులు కుమార్తె మాదగోని శోభ ఆవేదన వ్యక్తం చేసింది. అక్రమంగా రవాణా చేస్తున్న ట్రాక్టర్ల నంబర్లను కూడా పోలీసులకు అందజేశామని, అయినా వారు పట్టించుకోవడం లేదని శోభ వాపోయింది.

హద్దురాళ్లు తొలగించి..

ఇసుక అక్రమ రవాణాపై రెవెన్యూ అధికారులకు గతంలో సమాచారం ఇవ్వడంతో అధికారులు వచ్చి హద్దురాళ్లు ఏర్పాటు చేశారని, అయితే కొందరు హద్దురాళ్లను సైతం తొలగించి మరి ఇసుకను తోడుతున్నారని సైదులు వాపోయాడు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తన వ్యవసాయ భూమిలో ఇసుకను తరలించకుండా చూడాలని, అదే విధంగా వ్యాపారుల చెర నుంచి కాపాడాలని బాధిత కుటుంబ సభ్యులు వాపోయారు.

ఇసుక దందా చేస్తున్న వారిపై చర్యలు తీసుకుంటాం



దోరెపల్లి గ్రామశివారులోని సైదులు పొలం వద్ద ఇసుక అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకుంటాం. ఇటీవలే సైదులు పొలాన్ని సందర్శించా, నేను విధుల్లో చేరక ముందు నుంచే అక్రమ రవాణా చేస్తున్నట్లు సమాచారం వచ్చింది. ప్రస్తుతం ఎన్నికల దృష్యా విధుల్లో ఉన్నాం. జేసీబీతో ఇసుకను తొడుతున్నట్లు తమకు ఎలాంటి సమాచారం లేదు.

– రామకృష్ణ, ఎస్‌ఐ, కనగల్

పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే వేముల వీరేశం



చిట్యాలలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే వీరేశం

చిట్యాల : పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, త్వరలో జరిగే భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలంతా చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన గుత్తా అమిత్‌రెడ్డితో కలిసి పలువురు కాంగ్రెస్‌లో చేరగా వారికి కండువాలు కప్పి ఆహ్వానించి మాట్లాడారు. అనంతరం ఆయన పట్టణంలో ఎన్నికల ప్రచారం నిర్వహించి కాంగ్రెస్‌కు ఓటు వేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు పాటి మాధవరెడ్డి, రైస్ మిల్లర్స్ అధ్యక్షుడు తేరటుపల్లి హన్మంతు, శీలా సత్యనారాయణ, పోకల అచ్చాలు, వేలుపల్లి సందీప్, చిన్నపాక నాగరాజు, గోలి భాస్కర్, చిత్రగంటి నాగరాజు, తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, డీసీసీ కార్యదర్శి పోకల దేవదాసు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జడల చినమల్లయ్య, మాజీ ఎంపీటీసీ ఎద్దులపురి కృష్ణ, కోనేటి యాదగిరి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

నార్కట్‌పల్లి : మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు శనివారం ఎమ్మెల్యే వేముల వీరేశం, మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి సమక్షంలో వేర్వేరుగా జరిగిన కార్యాక్రమాల్లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులను వారు పార్టీలోకి ఆహ్వానించారు. చెర్వుగట్టు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, పాల సంఘం చైర్మన్ రేగట్టే వెంకట్‌రెడ్డి, దొడ్డి యాదయ్య, మాజీ వార్డు మెంబర్ కోక సంజీవ, మాజీ ధర్మకర్త కొండేటి వేణు, దేవర లచ్చయ్య, విష్ణుమూర్తితో పాటు 20 కుటుంబాలు, కొండపాకగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు తిరుగుడు లింగయ్య, గుండెబోయిన మల్లేషం, నర్సింహ, ఆగు శంకర్, స్వామి, రాజు, శివకుమార్‌లతో పాటు 10కుటుంబాలు, మాండ్ర గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు గుండు రవి, నార్కట్‌పల్లికి చెందిన దైద నాగరాజులు శనివారం ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. అదే విధంగా నార్కట్‌పల్లి పట్టణానికి చెందిన మాజీ వార్డు మెంబర్లు కన్నెబోయిన సైదులు, పర్రెపాటి లింగస్వామి, పర్రెపాటి సైదులు, సత్యనారాయణ, మిర్యాల సురేందర్ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఆయా కార్యక్రమాల్లో చెర్వుగట్టు మాజీ సర్పంచ్ నేతగాని కృష్ణ, వరాల రమేష్, రేగట్టే నవీన్‌రెడ్డి, రేగట్టే నర్సిరెడ్డి, గడుసు శేఖర్‌రెడ్డి, మల్ల శంకర్, కొండపాకగూడెం మాజీ సర్పంచ్ కొమనబోయిన మల్లేశం, జిడిమెట్ల చలపతిరెడ్డి ఉన్నారు.



నార్కట్‌పల్లి : ఎమ్మెల్యే వీరేశం సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న చెర్వుగట్టు గ్రామస్తులు

ఉద్యమకారులను పట్టించుకోకపోవడం అన్యాయం



కరపత్రం ఆవిష్కరిస్తున్న మలిదశ తెలంగాణ ఉద్యమకారుల వేదిక సభ్యులు

నల్లగొండ టౌన్ : తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 2001 నుంచి 2014 వరకు ఉద్యమాల్లో పాల్గొని జైలు పాలై, లాఠీ దెబ్బలు తిని, ఆర్థికంగా చితికిపోయిన మలిదశ తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం అన్యాయమని పలువురు తెలంగాణ ఉద్యమకారులు అన్నారు. ఈ మేరకు నల్లగొండ పట్టణంలోని మున్సిపల్ పార్కు వద్ద డిమాండ్లతో కూడిన కరపత్రాన్ని శనివారం వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం పదేళ్లు ఉద్యమకారులకు పట్టించుకోకుండా అన్యాయం చేసిందన్నారు. నూతన ప్రభుత్వంలో ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామలను అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్‌కె.ముస్తఫా, ఎస్‌కె.తాజుద్దీన్, పాల్లోజు వెంకటాచారి, జిల్లాపల్లి ఇంద్ర, ఎస్.నర్సింహారెడ్డి, కాశిమల్ల యాదయ్య, ఎం.ఎ.ముజీబ్, పురుషోత్తమ్, ఈసం వెంకటేశం, ఈసం విజయ్, నలప యలమంద, వెరుకొండ శంకర్, వంగూరి వెంకటేష్, మంద సైదులు, పురం రవి, పగిడిమర్రి నరేష్, ఇరుగు సతీష్‌కుమార్, మల్లేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే పేదల అభివృద్ధి

మునుగోడు : కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంతో పాటు కేంద్రంలో అధికారంలో ఉంటే దేశంలోని పేదప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు నారబోయిన రవిముదిరాజ్ అన్నారు. శనివారం మండలంలోని సాలిపురం, చొల్లేడు గ్రామాల్లో నిర్వహించిన ఆ పార్టీ గ్రామశాఖ సమావేశాల్లో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో కిరణ్‌కుమార్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సత్యంగౌడ్, విష్ణువర్ధన్‌రెడ్డి, సైదులు, వెంకన్న, లింగస్వామి పాల్గొన్నారు.

‘నడ్డా’ సభను విజయవంతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న శానంపూడి సైదిరెడ్డి, పక్కన నాగం వర్షిత్‌రెడ్డి

నల్లగొండ టూటౌన్ : పట్టణంలో ఈనెల 6న నిర్వహించే బీజేపీ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి, నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి కోరారు. శనివారం పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈనెల 6న నిర్వహించే బహిరంగ సభకు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా వస్తున్నారని తెలిపారు. ఎన్నికల ప్రచారానికి తాము ఏ మండలం, గ్రామం వెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, మూడోసారి మోదీని ప్రధానమంత్రిని చేసేందుకు ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు. నల్లగొండ గడ్డపై కాషాయ జెండా ఎగురబోతుందన్నారు. సమావేశంలో పార్టీ పార్లమెంట్ కన్వీనర్ బండారు ప్రసాద్, నూకల నరసింహారెడ్డి, కన్మంతరెడ్డి శ్రీదేవిరెడ్డి, పిల్లి రామరాజుయాదవ్, దాయం భూపాల్‌రెడ్డి, పోతెపాక లింగస్వామి, కం

ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి



మునుగోడు : సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

మునుగోడు : గత పాలకుల నిర్లక్ష్యంతో అభివృద్ధికి ఆమెడ దూరంలో ఉన్న మునుగోడును అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తన ప్రధాన లక్ష్యమని భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ఇన్‌చార్జ్, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. నా గొంతులో ప్రాణం ఉన్నత వరకు బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి పనిచేస్తానన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పున్న కైలాస్ నేత, టీపీసీసీ రాష్ట్ర కోఆర్డినేటర్ సంధ్యారాణి, డీసీసీబీ డైరెక్టర్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర నాయకుడు నారబోయిన రవి, మండల ఇన్‌చార్జ్ కొలను రాజేందర్, పోలగొని సత్యంగౌడ్, నన్నూరి విష్ణువర్ధన్‌రెడ్డి, జాల వెంకన్నయాదవ్, భీమనపల్లి సైదులు, తదితరులు పాల్గొన్నారు.

దశలవారీగా ఆరు గ్యారంటీలు అమలు చేస్తాం

నాంపల్లి : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను దశవారీగా అమలు చేస్తామని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్‌గోపాల్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. టీఆర్ఎస్ ప్రభుత్వం మునుగోడుకు తీరని అన్యాయం చేసి భూనిర్వాసితులను గోస పెట్టిందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఏలుగొటి వెంకటేశ్వర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి, ఎరెడ్ల రఘుపతిరెడ్డి, పూల వెంకటయ్య, పానగంటి వెంకన్నగౌడ్, పెద్దిరెడ్డి రాజు, పోగుల దివ్య గోవర్ధన్‌రెడ్డి, గజ్జల శివారెడ్డి పాల్గొన్నారు.

చామల గెలుపు బాధ్యత బూత్ కమిటీలదే

చండూరు : భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపు బాధ్యత బూత్ కమిటీలు, బూత్ ఇన్‌చార్జ్‌లదే అని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని ఉడతలపల్లిలోని చండూరు, గట్టుప్పల్, చండూరురూరల్ బూత్ కమిటీలు, ఇన్‌చార్జ్‌లతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించాలన్నారు. కార్యకర్తలకు అన్ని సమయాల్లో అందుబాటులో ఉంటానన్నారు. పార్టీ అధ్యక్షుడు కొరిమి ఓంకారం అధ్యక్షతన జరిగిన సమావేశంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ పున్న కై లాస్‌నేత, కోడి శ్రీనివాసులు, గండు వెంకట్‌గౌడ్, నల్లగంటి మల్లేశం, భూతరాజు దశరథ, దండు యాదగిరిరెడ్డి, చెరుపల్లి సత్యనారాయణ, సామల యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

పోల్ చిట్టీల పంపిణీ ప్రారంభం



కేతేపల్లిలో పోలింగ్ చిట్టీలు పంపిణీ చేస్తున్న బీఎల్‌ఓ

కేతేపల్లి : లోక్‌సభ ఎన్నికల్లో పోలింగ్ శాతాన్ని పెంచడమే లక్ష్యంగా ఎన్నికల సంఘం ప్రత్యేక చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా ఓటర్లకు పోల్ చిట్టీల పంపిణీకి శ్రీకారం చుట్టింది. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు బీఎల్ఓ (బూత్ లెవల్ ఆఫీసర్)లు ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు పోల్ చిట్టీలు అందజేస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని మండలంలో శనివారం నుంచి ప్రారంభంచారు. ఓటర్ల సమాచారంతో పాటు తమ పరిధిలో ఏదైనా ఎన్నికల ఉల్లంఘనలు జరిగినా, రాజకీయ పార్టీలు ఓటర్లను ప్రలోభాలకు గురి చేసినా వెంటనే అధికారుల దృష్టికి తీసుకువచ్చేలా పోల్‌చిటీలపై తెలంగాణ రాష్ట్ర ఎన్నికల అధికారి వెబ్‌సైట్, 1950 టోల్‌ఫ్రీ నంబర్ కూడా ముద్రించి ఉంది. పోల్ చిటీలతో పాటు పోలింగ్ జరిగే ప్రక్రియ, ఓటు వేసే విధానం, పోలింగ్ కేంద్రాలతో కల్పించే సౌకర్యాలు తదితర అంశాలపై అవగాహన కల్పిస్తూ ముద్రించిన బుక్‌లెట్ (ఓటర్ గైడ్‌ను ఓటర్లకు పంపిణీ చేస్తున్నారు. కాగా వాటిని గతంలో రాజకీయ పార్టీలే ముద్రించి పోలింగ్‌కు ముందు రోజు తమ పార్టీ గుర్తులున్న కరపత్రాలతో ఓటర్లకు పంచేవి. అవి పూర్తిస్థాయిలో ఓటర్లకు చేరక ఇబ్బందులు ఏర్పడేవి. దీంతో ఓటర్లు ఈసారి సులువుగా పోలింగ్ కేంద్రాలకు చేరుకుని తమ ఓటును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ఎన్నికల సంఘమే వాటిని ముద్రించి పంపిణీ చేస్తుంది.

కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాన్ని గద్దెదించాలి



కట్టంగూర్ : ఈదులూరులో మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి ఎండీ జహంగీర్

కట్టంగూర్ : దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలంటే కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు తుమ్మల వీరారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని ఈదులూరు, మునుకుంట్ల, కల్మెర, కట్టంగూర్, అయిటిపాముల, చెర్వుఅన్నారం గ్రామాల్లో నిర్వహించిన రోడ్ షోలో ఆయన భువనగిరి పార్లమెంట్ సీపీఎం అభ్యర్థి ఎండీ జహంగీర్‌తో కలిసి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. నిత్యం ప్రజల మధ్య ఉండి ప్రజా సమస్యలపై పోరాడే ఎండీ జహంగీర్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం భువనగిరి అభ్యర్థి ఎండీ జహంగీర్ మాట్లాడుతూ.. తనను గెలిపిస్తే ప్రజా సమస్యలను పార్లమెంట్‌లో ప్రస్తావించి పరిష్కరిస్తానని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు లెల్లెల బాలకృష్ణ, గంజి మురళీధర్, మండల కార్యదర్శి పెంజర్ల సైదులు, చిన్నపాక లక్ష్మీనారాయణ, దండెంపల్లి సత్తయ్య, మురారి మోహన్, జాల ఆంజనేయులు, రమేష్, మాద సైదులు, యాదయ్య ఉన్నారు.

హామీల అమలులో బీజేపీ విఫలం

శాలిగౌరారం : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యిందని భువనగిరి పార్లమెంట్ సీపీఎం అభ్యర్థి ఎండీ జహంగీర్ అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా శనివారం మండల కేంద్రంలో రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. హామీల అమలుతో పాటు ధరల నియంత్రణలోనూ ఘోరంగా విఫలమయ్యారన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు తుమ్మల వీరారెడ్డి, నాయకులు లెల్లెల బాలకృష్ణ, చలకాని మల్లయ్య, మేరెడ్డి వెంకట్‌రెడ్డి, మక్క బుచ్చిరాములు, లింగయ్య, భిక్షం, వెంకన్న, శేఖర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వట్టిమర్తిలో సీపీఎం ప్రచారం

చిట్యాల : మండలంలోని వట్టిమర్తి గ్రామంలో శనివారం భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ సీపీఎం అభ్యర్థి ఎండీ.జహంగీర్‌కు మద్దతుగా ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు అరుణజ్యోతి, జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గ్రామంలో ఓట్లను అభ్యర్థించారు. ప్రజల పక్షాన పోరాటం చేసే వ్యక్తి జహంగీర్‌ను ఎంపీగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు శీలా రాజయ్య, మాజీ సర్పంచ్ బూరుగు కృష్ణవేణి, విజయ్‌కుమార్, పర్నే లక్ష్మమ్మ, నర్సింహ, యాదమ్మ, పార్వతమ్మ, మంగమ్మ, జ్యోతి, మారయ్య, సైదులు పాల్గొన్నారు.

క్యామ మల్లేష్‌ను గెలిపించాలని చిరుమర్తి ప్రచారం

నార్కట్‌పల్లి : భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్‌ను గెలిపించాలని కోరుతూ శనివారం మండలంలోని అమ్మనబోలులో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేందుకు చేసిన ఎన్నికల హామీలను అమలు చేయాలన్నారు, బీఆర్ఎస్ పార్టీతోనే తెలంగాణ అభివృద్ధి జరిగిందన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు బద్దం రాంరెడ్డి, కర్నాటి ఉపేందర్, యానాల అశోక్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ మేకల రాజిరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ జాన్‌రెడ్డి, భరత్, యాదగిరి, శివ తదితరులు ఉన్నారు.



అమ్మనబోలులో ప్రచారం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

కాంగ్రెస్‌తోనే వడ్డెర్ల ఆర్థిక అభివృద్ధి

మునుగోడు : వెనుకబాటుకు గురైన వడ్డెర కులస్తుల ఆర్థిక అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని, ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో వడ్డెర కులస్తులు కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటు వేయాలని ఎంబీసీ చైర్మన్ జేరిపేట జైపాల్ కోరారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన నియోజకవర్గ వడ్డెర సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వాలు పూర్తిగా వడ్డెర్లను విస్మరించాయని, బీసీ ఏ నుంచి ఎస్టీ జాబితాలో చేర్చాలని ఆందోళనలు చేపట్టినా పట్టించుకోలేదన్నారు. రేవంత్‌రెడ్డి అతిపెద్ద కార్పొరేషన్ ఐన ఎంబీసీని వడ్డెర కులస్తుడైన తనకు కేటాయించడంతో పాటు రానున్న రోజుల్లో నాలుగు, ఐదు ఎమ్మెల్యే స్థానాలు కేటాయిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. సంఘం నియోజకవర్గ నాయకుడు గండికొటి హరికృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాయకులు సత్యరాజు, అంతయ్య, ఎం.నర్సింహ, ఇద్దయ్య, వరికుప్పల నర్సింహ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జైపాల్

సంక్షిప్త సమాచారం

చెడు వ్యసనాల ప్రభావంపై అవగాహన

చిట్యాల : పట్టణంలోని మౌంట్ సీయోను చర్చిలో చిన్నారులకు, యువతి, యువకులకు చర్చి ట్రస్ట్ ప్రతినిధి రేచల్ సేతు ఆధ్వర్యంలో ఐదు రోజులుగా నిర్వహించిన యూత్ అవేర్‌నెస్ ప్రోగ్రాం శనివారం ముగిసింది. ఈ సదస్సులో ‘చెడు వ్యసనాల ప్రభావం’ అనే అంశంపై అవగాహన కల్పించినట్లు చర్చి నిర్వాహకులు తెలిపారు. తోటి వారితో ఎలా మెలగాలి, అవసరమైన వారికి సహాయ సహకారాలు అందించాలని అవగాహన కల్పించామన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

రామగిరి(నల్లగొండ) : రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. ఈ సంఘటన తిప్పర్తి మండలంలో శనివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మిర్యాలగూడకు చెందిన భూమ్ పూర్ణచంద్రారెడ్డి హైదరాబాద్‌లోని బంధువుల ఇంటికి బొలెరో వాహనంలో మంచాలను తీసుకెళ్లాడు. తిరిగి అదే వాహనంలో ఇంటికి వస్తుండగా కేశరాజుపల్లి వద్ద డ్రైవర్ విజయ్‌కుమార్ అతివేగంగా వాహనం నడపడంతో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో పూర్ణచంద్రారెడ్డి చాతికి, తలకు తీవ్ర గాయాలై ఎడమ చేయి విరిగిపోయింది. పూర్ణచంద్రారెడ్డి భార్య సరస్వతి చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ డీ.రాజు తెలిపారు.

స్పోకెన్ ఇంగ్లిష్‌ను సద్వినియోగం చేసుకోవాలి

మునుగోడు : ప్రతి విద్యార్థి స్పోకెన్ ఇంగ్లిష్ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని పులిపలుపుల ప్రాథమికోన్నత పాఠశాల హెచ్‌ఎం కల్లూరి స్వామి కోరారు. శనివారం మండలంలోని పులిపలుపుల ప్రాథమికోన్నత పాఠశాలల్లో విద్యార్థులకు ఉచితంగా స్పోకెన్ ఇంగ్లిష్ తరగతులు ప్రారంభించడంతో పాటు యూటీఎఫ్ ఆధ్వర్యంలో అందుకు అవసరమైన పుస్తకాలు ఉచితంగా అందించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా నాయకుడు, పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు గేర నర్సింహ, పుట్ట శ్యామ్ కుమార్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలి

నల్లగొండ రూరల్ : కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘువీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య అన్నారు. శనివారం మండలంలోని చిన్న సూరారంలో నిర్వహించిన పార్టీ సన్నాహక సమావేశంలో వారు మాట్లాడారు. సమావేశంలో మాజీ సర్పంచ్‌లు నారగోని భద్రయ్య, ధనలక్ష్మి, జానయ్య, పెండెం పాండు, షబ్బీర్, సతీష్, లక్ష్మి, భిక్షమయ్య, సైదులు, వెంకన్న, మారకొండయ్య, బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు డీఎస్‌పీ అభ్యర్థి రోడ్ షో

నల్లగొండ టౌన్ : ధర్మసమాజ్ పార్టీ నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి తలారి రాంబాబు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం సాయంత్రం పట్టణంలో రోడ్డు షోను నిర్వహించనున్నట్లు పార్టీ జిల్లా కన్వీనర్ పొట్టిపాక శ్రీను శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రోడ్డుషోకు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు విశారదన్ మహారాజు హాజరు కానున్నట్లు బీసీ, ఎస్సీ, ఎస్టీ, ప్రజాస్వామ్యవాదులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

బీజేపీ ఇంటింటి ప్రచారం

నల్లగొండ టూటౌన్ : నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పెరిక మునికుమార్ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని పాతబస్తీ 12వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి ఓటేసి సైదిరెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో శంకర్, వెంకన్న, సాయి, సతీష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కవిత్వంపై ఆసక్తి పెంపొందించుకోవాలి



మాట్లాడుతున్న రఘువీర్ ప్రతాప్

రామగిరి(నల్లగొండ) : విద్యార్థి దశ నుంచే కవిత్వంపై ఆసక్తి పెంచుకోవాలని కవి రఘువీర్ ప్రతాప్ అన్నారు. శనివారం పట్టణంలోని ఎన్జీ కళాశాలలో తెలుగు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కవితో కరచాలనం కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. తెలుగు శాఖ ఇన్‌చార్జ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య మాట్లాడుతూ.. విద్యార్థుల సాహిత్య సృజన వెలికితీయడానికి ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ ఎస్.దీపిక, డాక్టర్ వెల్దండి శ్రీధర్, టి.సైదులు, ఎస్.ప్రభాకర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నగదు పట్టివేత

రామగిరి(నల్లగొండ) : తిప్పర్తి మండలానికి చెందిన కొత్త పరమేష్ అనే వ్యక్తి నల్లగొండ నుంచి బొలెరో వాహనంలో ఎలాంటి ఆధారాలు లేకుండా రూ.58వేలు తీసుకెళ్తుండగా శనివారం మండల పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న నగదును ట్రెజరీ శాఖకు అప్పగించినట్లు ఎస్ఐ డి.రాజు తెలిపారు.

అశ్రిత మృతికి సంతాపం

నకిరేకల్ : ఇటీవల వడదెబ్బతో మృతి చెందిన ప్రైవేట్ ఉపాధ్యాయురాలు బోడ అశ్రిత సంతాప సభ శనివారం పట్టణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ నేత దైద రవీందర్‌తో పాటు ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొని ఆమె చిత్రపటం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు.